క్లుప్తంగా

విజయరాజుకు సత్కారం



కంభం విజయరాజును అభినందిస్తున్న దృశ్యం

కామవరపుకోట: చింతలపూడి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జిగా కంభం విజయరాజును నియమించడంపై మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. కొత్తూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల అండదండలతో, వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడత రమేష్‌బాబు, చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, జెడ్పీటీసీ కడిమి రమేష్, కామవరపుకోట సర్పంచ్ కరిపోతు అనూష, ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు, ఎంపీటీసీలు బొల్లు వెంకట సత్యనారాయణ, పాలిమెట్ల ప్రశాంత్, కొవ్వూరు భాగ్యరాజు, అప్పారావు, ఎస్కే కరిముల్లా ఆయనను అభినందించిన వారిలో ఉన్నారు.

గిరిపల్లెల్లో సంక్రాంతి సందడి

బుట్టాయగూడెం: మన్యం ప్రాంతంలోని గిరి పల్లెల్లో సంక్రాంతి సంబరాల సందడి నెలకొంది. తెల్లంవారి గూడెంలో టీబీఆర్ యూత్ ఆధ్వర్యంలో మహిళలకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ పోలవరం నియోజకవర్గం ఇన్‌చార్జి తెల్లం రాజ్యలక్ష్మి విజేతలకు బహుమతులను అందజేశారు. సర్పంచ్‌లు తెల్లం రాముడు, తెల్లం వెంకటలక్ష్మి, బన్నే బుచ్చిరాజు, జోడే సత్యదుర్గాప్రసాద్, నాయకులు తెల్లం దుర్గారావు, సోదెం సుధాకర్ పాల్గొన్నారు. కామవరంలో గిరిజన యువజన సంఘం ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు.

కష్టజీవుల పండుగ సంక్రాంతి

కొయ్యలగూడెం: సంక్రాంతి కష్టజీవుల పండుగ అని.. ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకొని సుఖ సంతోషాలను పంచుకోవాలని వైఎస్సార్‌సీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం కొయ్యలగూడెం వాటర్ ట్యాంక్ రామాలయం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విజేతలకు రూ.30 వేలు విలువైన బహుమతులను పంపిణీ చేశారు. ఈ ముగ్గుల పోటీలను వైఎస్సార్‌సీపీ మండల కోఆర్డినేటర్ నూకల రాము, సురక్ష హాస్పిటల్ అధినేత కొండముది దిలీప్ కుమార్, మేకల సత్య తేజ, గెద్దా నాగార్జున, డాక్టర్ సంకు మురళీకృష్ణ సౌజన్యంతో ఏర్పాటు చేశారు.

సంస్కృతీ సంప్రదాయాలు చాటి చెప్పాలి

కుక్కునూరు: ఆధునిక సమాజంలో కనుమరుగైపోతున్న సంస్కృతీ సంప్రదాయాలు చాటిచెప్పేందుకు ఏపీ మహిళా సమాఖ్య, కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించడం గర్వనీయమని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని అన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

మున్సిపల్ పార్క్‌లో...

జంగారెడ్డిగూడెం: అల్లూరి సీతారామరాజు మున్సిపల్ పార్క్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. రంగవల్లులు, భోగి మంట, సంక్రాంతి పిండి వంటలతో వేడుకలు జరుపుకున్నారు. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అప్‌ల్యాండ్ క్షత్రియ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



తెల్లంవారిగూడెంలో ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న రాజ్యలక్ష్మి, సర్పంచ్‌లు

కామవరపుకోట: కామవరపుకోట వాసవీక్లబ్, వనితా క్లబ్ వారి ఆధ్వర్యంలో సంతూర్ వారి సహకారంతో కొత్తూరు సుబ్రహ్మణ్యస్వామి గుడి వద్ద శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎంపీడీవో కె.శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

పోలవరం రూరల్: కొత్తపట్టిసీమ గ్రామంలో సచివాలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. సర్పంచ్ మైగాపుల విజయదుర్గ, ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీటీసీ వలవల వరలక్ష్మి, ఉపసర్పంచ్ రంబ వాసు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా చెక్కుల అందజేత

పోలవరం రూరల్: జిల్లెళ్లగూడెం గ్రామపంచాయతీ వద్ద ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో వైఎస్సార్ బీమా పథకం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఒకొక్కరికి రూ.1 లక్ష చొప్పున ఇద్దరికి రూ.2 లక్షలు బీమా చెక్కులను సర్పంచ్ కోటం గంగాదేవి, మండల ఉపాధ్యక్షుడు మిడియం సింగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఒక భక్తుడు శుక్రవారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. తాడేపల్లిగూడెంకు చెందిన ద్వారకాతిరుమల గార్లిక్ వారు పాలూరి శివప్రసాద్ పేరున ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ సూపరింటిండెంట్ హయగ్రీవ విరాళం బాండ్ పత్రాన్ని అందించారు. అనంతరం వారికి స్వామివారి ప్రత్యేక దర్శన సౌకర్యాన్ని కల్పించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

చింతలపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం అని.. ప్రతి ఒక్కరూ ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చీకటి కవిత పిలుపునిచ్చారు. మల్లాయగూడెం సచివాలయ పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో నిపుణులైన వైద్యులతో పాటు పీహెచ్‌సీ వైద్యులు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ కార్డులను అందజేశారు. పోతునూరు సర్పంచ్ కె.లక్ష్మీప్రసన్న, సొసైటీ అధ్యక్షుడు కందుల గోవర్ధనరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి పేదవాడికి గ్రామస్థాయిలో మెరుగైన వైద్యసహాయం అందించడం జరుగుతోందని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. ఇటుకల



మల్లాయగూడెం సచివాలయం వద్ద ఆరోగ్య సురక్ష కార్డును అందచేస్తున్న దృశ్యం

కోట గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పలువురికి కంటి పరీక్షలు చేశారు. సర్పంచ్ సున్నం గంగాదేవి ఎంపీడీవో జి.శ్రీను, వైద్యాధికారి కె. మురళీధర్, వైఎస్సార్ సీపీ నాయకులు సున్నం గంగాజలం, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

చింతలపూడి: మండలస్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు శుక్రవారం రెండోరోజు కూడా ఉత్సాహంగా సాగాయి. స్థానిక ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్‌లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర చక్కటి వేదిక లాంటిదని అన్నారు. క్రీడల వల్ల యువతలో జాతీయ భావం, ఐక్యతా భావం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో పీఈటీలు పి వేణు, సయ్యద్ యూసుఫ్ పాల్గొన్నారు.

ప్రజలను చైతన్యపరచాలి

జంగారెడ్డిగూడెం: ఎక్కడా కోడిపందేలు నిర్వహించకుండా ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్, తహసీల్దార్ స్లీవజోజి, జంగారెడ్డిగూడెం సీఐ పి.రాజేష్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో వారు మాట్లాడారు.

ద్వారకాతిరుమల: తిమ్మాపురంలో ఒక తోటలో ఏర్పాటు చేసిన కోడి పందేల బరిని సీఐ భీమేశ్వర రవికుమార్, ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, సిబ్బంది శుక్రవారం ధ్వంసం చేసి, అందులో హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.















వ్యాపార కేంద్రంగా జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం: ఏజెన్సీ ముఖద్వారంగా ఉంటూ చిరువ్యాపారాలకే పరిమితమైన జంగారెడ్డిగూడెం పట్టణం నేడు విద్య, వైద్యం, కార్పొరేట్ షాపింగ్ మాల్స్, బ్యాంకింగ్ సేవలతో దినదినాభివృద్ధి చెందుతోంది. 15ఏళ్ల క్రితం వరకు గ్రామ పంచాయతీగా ఉన్న జంగారెడ్డిగూడెం నేడు గ్రేడ్-2 మున్సిపల్ స్థాయికి చేరుకుంది. అధిక శాతం ఆదాయం వ్యాపార రంగం నుంచే పట్టణానికి అందుతోంది. వ్యాపార అవకాశాలు మెరుగ్గా ఉండటంతో కార్పొరేట్ సంస్థలు సైతం జంగారెడ్డిగూడెంకు క్యూకడుతున్నాయి. ఒకప్పుడు విద్య, వైద్యం, ఇతర పెద్దపెద్ద అవసరాల కోసం సుదూర ప్రాంతాలైన రాజమండ్రి, ఏలూరు, విజయవాడ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. నేడు జంగారెడ్డిగూడెంలోనే వస్త్రాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, జ్యూయెలరీ, ఆటోమొబైల్, వైద్యం, లగ్జరీ హోటల్స్, ఫుడ్ మాల్స్, ఆస్పత్రులు, విద్యాసంస్థలు వంటివి ఎన్నో అందుబాటులోకి వచ్చాయి. కార్పొరేట్ సంస్థలకు దీటుగా స్థానిక వ్యాపార సంస్థలు మల్టీఫ్లోర్ బిల్డింగ్‌లలో తమ వ్యాపారాలను విస్తరించాయి. ముఖ్యంగా జంగారెడ్డిగూడెం పట్టణం చుట్టుపక్కల మండలాలైన కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి, టి.నరసాపురం, కామవరపుకోటల్లోని అనేక గ్రామాల్లో ప్రజలు ఏ అవసరం వచ్చినా జంగారెడ్డిగూడెం వస్తున్నారు.



జంగారెడ్డిగూడెం ఫ్రైడ్ వింగ్స్

24 గంటలు అందుబాటులో..



కొయ్యలగూడెం పట్టణంలో 75 పడకల శ్రీ ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేశాం. 8 మంది స్పెషలిస్ట్ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారు. ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్, క్రిటికల్ కేర్, కార్డియాలజీ వైద్య సదుపాయాలు అందిస్తున్నాం.

– డాక్టర్ కొల్లూరు లక్ష్మణ్, కార్డియాలజీ నిపుణులు, కిమ్స్ బొల్లినేని ఆసుపత్రి, కొయ్యలగూడెం

శేషాద్రి ద్వారా సేవలు



అప్‌లాండ్ ఏరియాలో రియల్ ఎస్టేట్ శరవేగంగా అభివృద్ధి చెందింది. ప్రజలకు అనువైన ప్రాంతాల్లో, అనువైన ధరల్లోనే రెరా(ఆర్ఈఆర్ఏ) నిబంధనలకు అనుగుణంగా శేషాద్రి రియల్ ఎస్టేట్ ద్వారా సేవలు అందిస్తున్నాం. బైనేరు శివాలయం అభివృద్ధికి శేషాద్రి రియల్ ఎస్టేట్ ద్వారా కృషి చేస్తున్నాం.

– మేకా సింహాద్రి, శేషాద్రి రియల్‌ఎస్టేట్, జంగారెడ్డిగూడెం

మణిమకుటంగా విద్యావికాస్



విద్యావికాస్ విద్యాసంస్థలు

అప్‌లాండ్ ఏరియాలో విద్యా రంగంలోనే విద్యావికాస్ మణిమకుటంగా బాసిల్లుతోంది. 20 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న ఉపాధ్యాయులు, అధ్యాపకులతో, 4 ఎకరాల విశాలమైన ప్రాంగణంలో పటిష్టమైన భవన సముదాయం, హాస్టల్ వసతి నడుమ విద్యార్థులకు సాంకేతికతో కూడిన విద్యను అందిస్తున్నాం. మ్యాథ్స్, సైన్స్‌లలో ఎగ్జిబిషన్‌లు ఏర్పాటుచేసి విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేలా ముందుకు సాగుతున్నాం.

– వి.శ్రీనివాసరావు, పి.సతీష్‌చంద్, యాజమాన్యం, విద్యావికాస్ విద్యాసంస్థలు

అన్ని మోడళ్లపై ప్రత్యేక ఆఫర్



ఖాతాదారుల అభిరుచికి అనుగుణంగా అన్ని రకాల స్కూటర్లు, మోపెడ్‌లు అందుబాటులో ఉంచుతున్నాం. సులభతర ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తున్నాం. సంక్రాంతి పండుగకు అన్ని రకాల మోడళ్లపై ప్రత్యేక ఆఫర్ రూ.4వేలు అందిస్తున్నాం

– గన్నమని చౌదరి, టీవీఎస్ షోరూమ్, జంగారెడ్డిగూడెం



















